## క్లుప్తంగా

### రేపు ప్రముఖ వైద్య నిపుణుల రాక

**పులివెందుల :** పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్ (గంగిరెడ్డి ఆసుపత్రి)కి ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు హితేష్‌రెడ్డి గుండె జబ్బుల సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అలాగే ఉదయం 6 గంటల నుంచి షుగర్ పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు వివరించారు. ప్రముఖ షుగర్ స్పెషలిస్టు డా.హర్షవర్ధన్‌రెడ్డి సలహాలు, సూచనలు ఇస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

### వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి

– మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కమీషనర్ రమణారెడ్డి

**పులివెందుల టౌన్ :** మండుతున్న ఎండల దృష్ట్యా ప్రతి ఒక్కరు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కార్యాలయంలో వార్డు సచివాలయం హెల్త్ సెక్రటరీలు, శానిటేషన్ సెక్రటరీలతో వడగాలులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నాయని, అవసరమైతేనే బయటికి రావాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో గొడుగులు వాడడం, తలకు టోపీ పెట్టుకోవడం, తెలుపురంగు వస్త్రాలు ధరించడం చేయాలన్నారు. ముఖానికి వేడిగాలి తగలకుండా చూసుకోవాలన్నారు. వీలైన ఎక్కువసార్లు మంచినీరు తాగాలన్నారు. ఎండలో తిరిగే సమయంలో చల్లని నిమ్మరసం, కొబ్బరినీళ్లు, మజ్జిగ, చల్లని నీరు తీసుకోవడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయం హెల్త్ సెక్రటరీలు, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

### వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేస్తున్న కుమార్లకాల్వ వలంటీర్లు

**చక్రాయపేట:** మండలంలోని కుమార్ల కాల్వ గ్రామంలో పనిచేస్తున్న వలంటీర్లు తొమ్మిది మంది మంది శుక్రవారం తమ పదవులకు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సోమశేఖర్‌కు అందజేసినట్లు వారు చెప్పారు. కుమార్లకాల్వ పంచాయతీకి చెందిన రాకేష్,బాబ్జీ,రమాదేవి,కృష్ణ కుమారి,సమీన, నాగలక్ష్మి, సురేష్,అపరం జి వసీమాకమర్ తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేశారు. ఇకపై తాము ముఖ్యమంత్రి జగనన్నతో పాటు ఎంపీ అవినాష్‌రెడ్డిల కోసం స్టార్ క్యాంపైనర్‌లుగా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని చెప్పారు.

### మూడు నామినేషన్ల తిరస్కరణ

**పులివెందుల :** పులివెందుల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పరిశీలన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ పరిశీలనలో మూడు నామినేషన్లు తిరస్కరించినట్లు ఆర్ఓ వెంకటేశులు తెలిపారు. నామినేషన్ దాఖలు చేసిన వారిలో ఎ వెంకటలక్ష్మిరెడ్డి ఇండిపెండెంట్, వంగల వెంకట శివలక్ష్మి జైహిందూస్థాన్ పార్టీ, పుల్లగూర సాయికుమార్ లోక్‌తాంత్రిక్ జనతాదల్‌కు సంబంధించిన నామినేషన్ పత్రాలు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఉండడంతో వారి నామినేషన్లను తిరస్కరించినట్లు ఆయన తెలిపారు. దీంతో పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి సంబంధించి 33మంది నామినేషన్లు దాఖలు చేయగా అందులో వీరి ముగ్గురి నామినేషన్లు తిరస్కరణకు గురికావడంతో ఇక 30 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ నెల 29వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంది.

### అప్లైడ్ ఆర్ట్స్ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు

– ఏఎఫ్‌యూ వీసీ ఆచార్య బి.ఆంజనేయప్రసాద్

**ఏఎఫ్‌యూ:** అప్లైడ్ ఆర్ట్స్ విద్యార్థులకు మార్కెట్‌లో చక్కటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్నాయని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఏఎఫ్‌యూలో వార్షిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ అనువర్తిత కళల కోర్సు ఆచరణాత్మక వస్తువులను సౌందర్యంగా, ఆహ్లాదకరంగా చేయడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన కళాప్రదర్శనను వీసీ తిలకించి అభినందించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సి.శివయ్య, రాజేష్‌కుమార్‌రెడ్డి, రమాదేవి, జయచంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

---

రేషన్ కార్డయినా.. ఓటరు కార్డయినా.. జనన.. మరణ..ఇలా ఏ ధ్రువీకరణ పత్రమైనా సచివాలయంలోనే అందుతుంది. చెత్త బండి రాకున్నా... మురుగు నీళ్లు పారకున్నా...

సమస్య ఏదైనా..సచివాలయం వద్దే పరిష్కారమవుతుంది. పింఛన్ రాకున్నా.. సంక్షేమం పథకం అందకున్నా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనే లేదు.. ఫిర్యాదు అందిన వెంటనే గడప వద్దకే సంక్షేమం వాలిపోతుంది. దశాబ్దాల పాటు నేతల మాటలకే పరిమితమైన గ్రామ స్వరాజ్యం ఈ ప్రభుత్వంలో ఆవిష్కృతమైంది. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారమైంది. గ్రామ సచివాలయ వ్యవస్థతో పాలన ప్రజలకు మరింత చేరువైంది.




## సచివాలయానికి శ్రీకారం..

# గ్రామ స్వరాజ్యం సాకారం




పులివెందుల రాగిమానుపల్లె సచివాలయం

**పులివెందుల:** పులివెందుల నియోజకవర్గవ్యాప్తంగా ఈ ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు తీసింది. రాష్ట్ర వ్యాప్తంగా అమలైన సచివాలయ వ్యవస్థ ఇక్కడ కూడా పటిష్టంగా అమలైంది. ఫలితంగా సంక్షేమం ప్రజల ఇంటి వద్దకే వచ్చి చేరింది. ప్రతి గ్రామంలోనూ సచివాలయం కొలువు దీరింది. ప్రభుత్వం ప్రతి సచివాలయంలో సిబ్బందిని ఏర్పాటు చేసి వారికి అనుగుణంగా వలంటీర్లతో ప్రజల ముంగిటకు పాలన తీసుకొచ్చింది.



వేల్పుల సచివాలయం



సింహాద్రిపురం మండలం గురిజాల సచివాలయం




వేంపల్లె : బక్కన్నగారిపల్లె సచివాలయం



లింగాల: పెద్దకుడాల గ్రామంలోని సచివాలయం



తొండూరు మండలం మల్లెల సచివాలయం

**నియోజకవర్గ వ్యాప్తంగా సచివాలయాల వివరాలు**

| | |
|---|---|
| 89 | గ్రామ, వార్డు సచివాలయాలు |
| 26.28 (రూ. కోట్లలో) | సచివాలయాల నిర్మాణ అంచనా వ్యయం |
| 793 | గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఖ్య |

**గ్రామ సచివాలయాల వల్ల మెరుగైన సేవలు**



గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం వల్ల మెరుగైన సేవలు అందుతున్నాయి. గతంలో రైతులకు సంబంధించి అడంగల్, ఇన్‌కం, క్యాస్ట్ సర్టిఫికెట్‌లు కావాలన్నా తహశీల్దార్ కార్యాలయం వద్ద పడిగాపులు పడాల్సి ఉండేది. గ్రామ సచివాలయం ఏర్పాటు చేయడం వల్ల గంటలోనే అన్ని సర్టిఫికెట్లు ఇస్తున్నారు. -కంచర్ల గంగరాజు, చింతలమడుగుపల్లెగ్రామం, వేంపల్లె

**గాంధీజీ కలలు సాకారం**



గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని ఈ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఇంటి వద్దకే పాలన అందించే విధంగా గ్రామాల్లో గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వ హయాంలో చిన్న పనికైనా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇంటి వద్దకే పాలన అందించే విధంగా గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేశారు. -భాస్కర్‌రెడ్డి, రైతు, పులివెందుల

## ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

డాక్టర్ రమ్యతా రెడ్డి

**కమలాపురం:** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి సీఎం చేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె, అల్లుడు డాక్టర్ రమ్యతా రెడ్డి, డా.విజయ్‌భాస్కర్ రెడ్డి ప్రజలను కోరారు. కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని 13, 14వ వార్డుల్లోని రామ్ నగర్, పడమట వీధి, కోట వీధి తదితర కాలనీల్లో మహిళలతో కలిసి ఇంటింటికి తిరిగి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో మేలు జరిగితేనే జగనన్న ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేస్తున్న రవీంద్రనాథ్ రెడ్డి, వైఎస్.అవినాష్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తమా రెడ్డి, సీఎస్.నారాయణరెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, గంగాధర్ రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, వంశీధర్ రెడ్డి, వల్లెల సునీల్‌రెడ్డి, మస్తానయ్య, సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నిఖిల్‌రెడ్డి, రాజారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, సత్యంరెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, మోనార్క్, షావలి, దేవదానం, క్రిష్టారెడ్డి, కరుణాకర్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 29 నుంచి చిత్ర, శిల్పకళల ప్రదర్శన

**వైవీయూ:** లలిత కళల విద్యార్థుల నైపుణ్యతకు దర్పణంగా నిలిచేలా 'డెసీనియం యాన్యువల్ ఆర్ట్ ఎగ్జిబిషన్-24' ఉంటుందని యోగి వేమన విశ్వవిద్యాలయం వీసీ చింతా సుధాకర్ అన్నారు. వైవీయూ లలితక ళల విభాగం నాలుగో సంవత్సరం విద్యార్థులు సృష్టించిన చిత్రాలు, శిల్పాల ప్రదర్శన (డెసీనియం యాన్యువల్ ఆర్ట్ ఎగ్జిబిషన్-24) పోస్టర్‌ను వీసీ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి వెంకటసుబ్బయ్య, వైవీయూ పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి కలిసి ఆవిష్కరించారు.

## పది ఫలితాలపై ఎస్టీయూ హర్షం

– డీఈఓను ఘనంగా సత్కరించిన ఎస్టీయూ నాయకులు

**కడప ఎడ్యుకేషన్:** పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కడప జిల్లా రాష్ట్రంలోనే తృతీయ స్థానం దక్కించుకోవడం వెనుక డీఈఓ అనురాధ కృషి ఎంతో ఉందని ఎస్టీయూ సంఘం నాయకులు ఇలియాస్ బాషా, సంగమేశ్వర్ రెడ్డి, సురేష్‌బాబు, రమణారెడ్డి, బాలగంగిరెడ్డి, రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. డీఈవోతోపాటు, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వెంకటేష్, ఏడీ మునీర్ ఖాన్, సెక్షన్ సూరింటెంటెంట్ బాదుల్లా, క్లర్క్ రమేష్‌లను శుక్రవారం వారు అభినందించారు. వారు మాట్లాడుతూ జూన్ 12న పాఠశాలలు పునః ప్రారంభమయ్యే నాటికి హైస్కూల్ నందు సబ్జెక్టు టీచర్ల కొరత లేకుండా చూడాలని కోరారు. డిస్ట్రిక్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు(డీసీఈబీ) ద్వారా పదో తరగతి పిల్లలకు స్టడీ మెటీరియల్‌ను డిసెంబర్, జనవరి నెలల్లో కాకుండా జులై, ఆగస్టు నెలల్లో అందిస్తే మంచి ఫలితాలు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. దీనికి డీఈఓ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.

# పథకాలు అందాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలి

**పులివెందుల టౌన్ :** సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలని మున్సిపల్ ఇన్‌ఛార్జ్ వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, సివిల్‌సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర రెడ్డిలతో కలసి గుంతబజారు, శివాలయం వీధి, ధరణివాటర్, ఇస్లాంపురం, మెయిన్‌బజార్, తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు కరపత్రాలను అందజేసి ఫ్యాన్‌గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. జేసీఎస్ ఇన్‌ఛార్జులు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కోఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్లు సుంకర పుష్పావతి, కోడిరమణ, రంగనాయకులు, అంకాలమ్మ ఆలయ ఛైర్మెన్ నాగేంద్ర ప్రసాద్, మాజీ ఆలయ ఛైర్మెన్ యార్వ వెంకటసుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు కొమెర హరినాథ్, సాకె నరేష్‌కుమార్, కొంగనపల్లి మురళీ, రవి, గంగాధర, సిద్ధయ్య, సంపత్, జయప్రకాష్, తోటంశెట్టి హరి, వీరారెడ్డి, మధు, రాము, కొండయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి**

**తొండూరు:** అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని తొండూరు మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ వైఎస్ మధురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సంతకొవ్వూరు గ్రామంలో అభినయ్‌రెడ్డి, మండల అధ్యక్షులు రవీంద్రారెడ్డి, మండల పరిశీలకులు బండి రామమునిరెడ్డిలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతకొవ్వూరు వైఎస్సార్‌సీపీ నాయకులు జడ్పీటీసీ బండి లక్ష్మినారాయణమ్మ, మాజీ ఎంపీపీ గంగనీలావతి, గంగరాజు, గంగిరెడ్డి, ముకుందారెడ్డి, కృష్ణారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, తాలూకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రజనీకాంత్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాల గంగిరెడ్డి, నాగభూషన్‌రెడ్డి, రామిరెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**సంక్షేమ పథకాల సృష్టికర్త వైఎస్ జగన్**

**వేముల:** పేదల బతుకుల్లో వెలుగులు నింపి సంక్షేమ పథకాల ఆరాధ్యుడుగా సీఎం వైఎస్ జగన్ నిలిచారని ప్రముఖ వైద్యులు డా.ఇసి. దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మబ్బుచింతలపల్లె, తుమ్మలపల్లె గ్రామాల్లో శుక్రవారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌ఛార్జ్ నాగెళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ కె వెంకటబయపురెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డిలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదల సంక్షేమం కోసం వైఎస్ జగన్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. పేద విద్యార్థులు ఉన్నత విద్య చదవడం ద్వారా ఆ కుటుంబం ఆర్థికంగా బలోపేతమవుతుందని ఉద్దేశంతో జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాలను అమలు చేశారన్నారు. అనేక సంక్షేమ పథకాలను అమలుచేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఎంపీగా ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీటీసీ బాబ్జాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, నాగమల్లారెడ్డి, శివశంకర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మిరెడ్డి, రాజారెడ్డి, ప్రబాకర్‌రెడ్డి, శివమోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, ఎస్ విశ్వనాథరెడ్డి, కృష్ణా రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామసుబ్బరాయుడు, రమేష్, సతీష్, కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.



పులివెందుల టౌన్: కరపత్రాలను అందజేసి ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు



వేముల: ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న ఈసీ దినేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్‌లు

**జగన్ బాబును ఆశీర్వదించండి**

**పులివెందుల టౌన్ :** మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ పేర్కొన్నారు. శుక్రవారం నగరిగుట్టలోని 26,27,28 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలను అభ్యర్థిస్తూ వైఎస్సార్‌సీపీని గెలిపించాలని, అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కౌన్సిలర్లు లక్ష్మీప్రసన్న, గుల్జార్, రజియా, సుజాత, భార్గవి, రాజేశ్వరి, షాహీదా, దేవి, వైఎస్సార్‌సీపీ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి హిమాంబి, మాజీ కౌన్సిలర్ అరుణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పద్మనాభరెడ్డి, ఎనుముల కిట్టు, రవి, మస్తాన్‌వలి, రఫి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా**

**సింహాద్రిపురం :** ప్రజా సంక్షేమమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన అజెండాగా దూసుకుపోతున్నారని వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకుడు గండ్లూరి వీరశివారెడ్డి తెలిపారు. శుక్రవారం బలపనూరులో ఆయన మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, కిషోర్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, వెలుగోటి చంద్రశేఖర్‌రెడ్డి, రాచమల్లు కృష్ణారెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, సహదేవరెడ్డి, ఆమూరి శివారెడ్డి, వై రమణారెడ్డి, ఆమూరి రాజేష్‌కుమార్ రెడ్డి, ఖలీల్, బాబ్జాన్, రామాంజల్, శ్రీనివాసులు, శ్రవంత్‌కుమార్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, రామ్‌గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కాకర్ల చలమారెడ్డి, జమాల్, విజయ్, శివ, శ్రీకాంత్, హరికృష్ణ, మహేష్, పార్థ, జగన్, తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజా సంక్షేమమే పరమావధి**

**వేంపల్లె :** ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు యువరాజ్ రెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మెన్ సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు రవికుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బక్కన్నగారిపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం అభివృద్ధిని వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గం ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచ్ మల్లయ్య, ఎంపీటీసీ వరాలమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు తుషార్ నాగిరెడ్డి, నాగసుబ్బయ్య, బయన్న, శ్రీరాములు నాయక్, రామాంజనేయులు, శీనునాయక్, మహేష్, రామాంజనేయులు, నారాయణ, చౌడయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సే జగన్ ధ్యేయం

**చక్రాయపేట:** రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగనన్న పాలన అందించారని ..అలాంటి వ్యక్తిని ఓటువేసి మరోసారి ఆశీర్వదించాలని మండల ఇన్‌చార్జ్ వైఎస్ కొండారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాజీ ఎమ్మెల్సీ సతీష్ రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డితో కలసి మండలంలోని మారెళ్లమడక గ్రామ పంచాయతీ పరిధిలో గల బీసీ కాలనీ మారెళ్లమడక, హరిజనవాడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సంక్షేమ లబ్ధిని వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి జగనన్నతో పాటు ఎంపీ అవినాష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి మోసం చేసే చంద్రబాబును ఆయన మనుషులను నమ్మి మోసపోవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శివప్రసాద రెడ్డి,ఎంపీపీ మాధవీ బాలకృష్ణ,సర్పంచ్ నరసింహులు, జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి, ఎంపీటీసీ శాంతమ్మ,యూత్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, గండి పాలకమండలి సభ్యుడు మధు, మాజీ సర్పంచులు మహేశ్వరరెడ్డి, పార్థసారథిరెడ్డి, రామసుబ్బయ్య, సింగిల్ విండో ప్రెసిడెంట్ శేషారెడ్డి డైరెక్టర్ ఓబుళరెడ్డి, నేతలు ఓబుళసుబ్బారెడ్డి, శ్రీ రామమూర్తి,ప్రతాప్, నాగభూషణరెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖరరెడ్డి, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.



మారెళ్లమడక బీసీ కాలనీలో ఫ్యాన్ గుర్తుకు ఓట్లేయాలని కోరుతున్న వైఎస్ కొండారెడ్డి



తొండూరు: సంతకొవ్వూరులో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మధురెడ్డి తదితరులు



పులివెందుల టౌన్: ప్రచారంలో భాగంగా ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ ప్రమీలమ్మ



సింహాద్రిపురం: వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని కోరుతున్న గండ్లూరి వీరశివారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి



వేంపల్లె: ఇంటింటి ప్రచారంలో యువరాజ్‌రెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, తదితరులు